ప్రకాశం జిల్లా తేది:*29.02.2024*

**నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పరమేశ్వర రెడ్డి ఐపియస్ గారు**

**పెండింగు కేసుల సత్వర పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి: జిల్లా ఎస్పీ గారు**

**దర్యాప్తులో ఉన్న కేసుల్లో సమగ్ర విచారణ చేపట్టి గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా ముద్దాయిలకు శిక్షలు పడేలా కృషి చెయ్యాలి**

**ఎన్నికల దృష్ట్యా ట్రబుల్ మాంగర్స్, చెడునడత కల్గిన వారిని బైండోవర్ చేసి, వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలి**

**ఎన్నికల నియమ నిబంధనలు అనుగుణంగా ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.**

**జిల్లా ప్రశాంతత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అందరం కలిసి సమిష్టిగా సమర్థవంతంగా విధులు నిర్వర్తిద్దాం**

జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో గురువారం ఎస్పీ గారు జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ నేరసమీక్షా సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ గారు ప్రత్యేకించి గ్రేవ్, గత ఎలక్షన్ సంబంధిత కేసులు, పలు రకాల షీట్స్, పి.డి యాక్టు, గుడ్ ట్రయల్ మానిటరింగ్ కేసులు మరియు ఇతర అంశాలను సమీక్షించి ఆయా కేసుల ప్రస్తుత స్థితిగతులు, పురోగతిపై ఆరా తీసి ఆ కేసుల ఛేదింపునకు దోహదపడే పలు మెలకువలు, సూచనలు దిశానిర్దేశం చేశారు.

విచారణలో ఉన్న మర్డర్, మహిళలపై జరిగే నేరాలు, దొంగతనం, పోక్సో/రేప్ మరియు ఇతర గ్రేవ్ కేసుల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో దర్యాప్తు త్వరగా పూర్తిచేయాలని, అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం విరివిగా ఉపయోగించుకోవాలని, సంబంధిత కేసుల్లో *RFSL/FSL* రిపోర్టులను త్వరితగతిన తెప్పించి నిర్ణీత సమయంలో ఛార్జ్ షీట్ ఫైల్ చేయాలని, గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా కేసుల్లో శిక్షల శాతం పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.పెండింగ్ *NBWs* ను త్వరితగతిన ఎగ్జిక్యూట్ చెయ్యాలని, చోరీ కేసులను అన్ని కోణాల్లో విచారణ చేసి చోరీలకు పాల్పడిన వారిని గుర్తించి సొత్తును రాబట్టాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తూ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై పి.డి చట్టం ప్రకారం చర్యలు తీసుకొనుటకు ప్రతిపాదనలు పంపాలన్నారు.

త్వరలో జరగనున్న ఎన్నికల దృష్ట్యా పోలీస్ అధికారులు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, సమస్యాత్మక/అతి సమస్యత్మక గ్రామాలను విరివిగా సందర్శించి అక్కడి లా & ఆర్డర్ సమస్యలపై దృష్టి సారించాలని, గ్రామాలకు వచ్చు పోవు అనుమానిత/కొత్త వ్యక్తుల ముందస్తు సమాచారం సేకరించాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలింగ్ కేంద్రాలను అధికారులు సందర్శించి, అక్కడ తగిన భద్రతా ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని, గత ఎన్నికలలో జరిగిన నేరాలను సమీక్షించి ఆయా ప్రాంతాల్లో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ప్రతి సెక్టార్ పోలీస్ ఆఫీసర్ వారి పరిధిలోని గ్రామాలను సందర్శించి, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే అవకాశం వుందా, గతంలో వర్గవిభేదాలు, రాజకీయ గొడవలు జరిగాయా, ప్రస్తుత పరిస్థితులు ఎలా వున్నాయి తదితర విషయాలను తెలుసుకోవాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనల తప్పక పాటించాలని, పోలీస్ అధికారులు సిబ్బంది నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలన్నారు

తీవ్ర నేరాల షీట్స్ లోని వారిపై నిరంతర నిఘా ఉంచాలని, విచారణలో ఉన్న షీట్స్ లోని నిందితులకు తగిన శిక్షపడే విధంగా చూడాలని, పాత నేరస్థుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, వారి యొక్క నివాసాలను తరచూ సందర్శించి వారి పూర్తి వివరాలను అప్ డేట్ చేసుకోవాలని, జీవనవిధానం, ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉన్నదా వంటి విషయాలను తెలుసుకోవాలన్నారు. గత ఎన్నికల ట్రబుల్ మాంగర్స్ ను, నేర చరిత కల్గిన వారు నేరాలకు పాల్పడకుండా వారిని బైండోవర్ చెయ్యాలని సూచించారు.

*SCRB*, *NCRB*, హ్యూమన్ రైట్స్, ఎస్సీ/ఎస్టీ, మహిళా కమీషన్ మరియు ఇతర కమిషన్ల నుండి వచ్చిన పిటిషన్ లకు తగిన రిప్లై వెంటనే ఇవ్వాలని, *DPO* కు సంబంధించిన పెండింగ్ రిప్లై లను త్వరితగతిన పంపించాలని అధికారులను జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు.

ప్రజా ఫిర్యాదులను తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ  ఫిర్యాదుల పట్ల జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని చట్ట పరిధిలో న్యాయం చేయాలని సూచించారు. జిల్లా ప్రశాంతత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అందరం కలిసి సమిష్టిగా సమర్థవంతంగా విధులు నిర్వర్తిద్దాం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో *ASP* (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, *ASP* (క్రైమ్)యస్.వి.శ్రీధర్ రావు, డిఎస్పీలు రామచంద్ర, రామరాజు, అశోక్ వర్ధన్, బాల సుందరం, వి. శ్రీనివాసులు, *Ch*. శ్రీనివాసరావు, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్,పోలీస్  లీగల్ అడ్వైసర్ వేణుగోపాల్, సీఐలు, ఎస్సైలు మరియు తదితరులు పాల్గొన్నారు.







